

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్

**తుర్కయంజాల్,సాయి సూర్య :** తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని కమ్మ గూడ 18 వ వార్డు భవాని పురం కాలనీ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ పరిశీలించారు. నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

# ఇబ్రహీంపట్నం సిఐగా జగదీష్

**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 31**



ఇబ్రహీంపట్నం నూతన సిఐ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన జగదీష్. ఇప్పటి వరకు ఇబ్రహీంపట్నం ఇన్చార్జి సిఐగా మంచాల మండల సీఐ మధు విధులు నిర్వహించారు. మాడ్గుల సిఐ గా పనిచేసిన జగదీష్ ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ గా శుక్రవారంనాడు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నానని శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానన్నారు. గుట్కా, పేకాట, డ్రగ్స్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదా లు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకు సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయమై చర్చించారు.

# ప్రజా యుద్ధనౌక పాటల పెద్దన్న కు గద్దరన్న జయంతి శుభాకాంక్షలు

CIST ఫౌండర్ చైర్మన్ ఐదారి శంకర్



**చండూర్ జనవరి 31 (సూర్య టుడే):** పాటల పెద్దన్న కు జయంతి సందర్భంగా చండూర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ సంఘం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఫౌండర్ చైర్మన్ రచయిత నాగిళ్ల శంకర్ కలం ఐదారి మాట్లాడుతూ మావోయిజం,లేనిన్ యిజం, బౌద్ధిజం,తెలంగాణయి జం,అం బేద్కర్యి జం,వైపే సాగింది అని "జనం కోసం పుట్టిన జననాట్యమా గాయపడ్డ గేయమా-గరీబోళ్ల గాత్రమా"ప్రపంచ పాటవై కీర్తి చెందిన జీవమా. ధరణి ఉన్నంత వరకు దగా పడ్డ పాటవైప్రజాయుద్ధంనౌక ప్రజా మేల్కొల్పు గాత్రం మై. ప్రతి ఉద్యమం పోరులో గద్దర్ రై గర్జిస్తావ గద్దరన్న నాలుగు శతాబ్దాల ప్రజానాట్యమ సాయిధ కోరకే సమరశంఖారావం గాత్రమా ఘనమైన చరిత్ర అనేది. పుడమి ఉన్నంత వరకు చరిత్రలో చెరగని,చెదిరిపోని ఈ జననాట్యం. ముందు తరంలో ఇప్పటివరకు. ఈ తరాన్ని మేల్కొలిపిన జీవితం,జీవం గద్దర్ అన్న సొంతం అవుతుంది. ఇక ముందుకు తరాలకు ఆదర్శం స్ఫూర్తిదా యకం. ఈ గాత్రం ఇకముందు తరాలకు ఇలాంటి గాత్రం పుడుతుందనే ప్రశ్న ప్రతి జీవిలో నూ ఉందన్నది వాస్తవం. "గాయపడ్డ గాత్రనికి ఘన నివాళి" ప్రజా యుద్ధనౌక గద్దరన్నకు (విఠల్ రావు)అన్న. జీవితాంతం ప్రజా సమస్యలపై సాహిత్య తో పోరాటం చేస్తూ ప్రజా యుద్ధనౌక గా పేరుగాంచిన గద్దరన్న కుమ్మించిన అవార్డులు ఏమి లేవని ఈ ప్రపంచంలో పాటలంటే గుర్తొచ్చే గాత్రం గద్దర్ అన్న రెడ్ సెల్యూట్ పాటల పెద్దన్న కు జోహార్లు తెలిపారు.

# ఘనంగా ఎండి రహీం షరీఫ్ జన్మదిన వేడుకలు

**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 31** మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ పుట్టిన రోజు సందర్భంగా సంస్థాన్ నారాయణపురంలో శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ యండి రహీం షరీఫ్ మంచి ప్రజా సేవకుడని ఎంతో



మంది వృద్దులకు చేతి కర్రలు, దుప్పట్లు పంపిణీ చేశారని అన్నారు. కరోన సమయంలో పేద ప్రజలకోసం అన్నదాన కార్యక్రమాలు చేసిఎన్నో రకాలుగా తనకు తోచిన విధంగా పేద ప్రజలకు సేవ చేస్తున్న గొప్ప నాయకుడు రహీం షరీఫ్ అన్నారు. రాబోయే రోజుల్లో రహీం షరీఫ్ ప్రజా ప్రతినిది హొదాలో పేద ప్రజలకు సేవ చేసి ఇంక మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి,మంచాల మండలం వైయస్ఆర్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**తుర్కయంజాల్, సూర్య సాయి:** ప్రమాదాల నివారణకు ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని.. వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్టు,హెల్మెట్లను తప్పకుండా ధరించాలనిఇబ్రహీంపట్నం ఆర్టివో సుభాష్ చంద్రా రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాల" ముగింపులో భాగంగా శుక్రవారం మన్నెగూడ ఆర్టీవో కార్యాలయం నుండి ఇంజాపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ..రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్టు విధిగా ధరించాలని ,ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు.వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ ఫోన్ లో మాట్లాడటం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని ఆయన చెప్పారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్ కాపాడుతుందని అన్నారు.రోడ్డుపై నిలిచి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. 18 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలు నడప రాదని, అలా నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్‌రావు, ఎంవీఐలు శ్రీనివాసరెడ్డి, సుశీల్‌రెడ్డి, మున్ని, ఏఎంవీఐలు రాఘవులు, అనూష, కానిస్టేబుళ్లు ధనుంజయ, జగన్, లక్ష్మణ్, హెూంగార్డులు రేణయ్య, బాలకృష్ణ, శ్రీనివాస్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం - కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జనవరి 31 (సూర్య టుడే):** అర్హత కలిగిన పేద జర్నలిస్టులందరికీ ఇల్లు స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవోస్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా ఫోటోలు క్రీడా పోటీల్లో గెలుపొందిన జర్నలిస్టులకు బహుమతు ప్రధానం చేయడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50 శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50% రాయితో కూడిన ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయం అన్నారు. నల్లగొండ పట్టణంలో అర్హత కలిగిన జర్నలిస్టులకు గతంలో దివంగము దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాని సుప్రీంకోర్టు నిర్ణయం మేరకు పట్టాల పంపిణీ ఆలస్యం జరుగుతుందన్నారు. ఇప్పటికే పట్టణంలో పేదలందరికీ ఇండ్లను ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని పేద విలేకరులందరికి కూడా అందులో అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరుగుతుంది అన్నారు. ఐఐటి, ఎంబిబిఎస్ వంటి వాటిల్లో ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడైనా ప్రతిభ కనబర్చిన వారికి ప్రతి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నల్లగొండ పట్టణాభివృద్ధికి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఘాట్ రోడ్ నిర్మాణంతోపాటు కోట్ల రూపాయల వ్యయంతో అనేక కార్యక్రమాలు చేపడం జరిగింది అన్నారు. జర్నలిస్ట్ సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కోటగిరి దైవాదినం, ఏచూరి భాస్కర్, పహిముద్దీన్, గుండె గోని జయశంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులి మామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్ , కోశాధికారి దండంపల్లి రవికుమార్, తదితరు పాల్గొన్నారు.



# కేశంపేట్ మండల అధ్యక్షుల ఎన్నిక కుట్ర పూరితం

## బిజెపి మండల నాయకులు కుమ్మరి మహేష్

**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (జనవరి 31):** నియోజకవర్గం కేశంపేట్ మండల బిజెపి అధ్యక్షుల ఎన్నిక కుట్ర పూరితంగా జరిపారని బిజెపి నాయకులు కుమ్మరి మహేష్ అన్నారు.శుక్రవారం కేశంపేట్ మండలం కేంద్రంలోని బి ఎస్ వై గార్డెన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు . సమావేశం లో బిజెపి నాయకులు కుమ్మరి మహేష్ మాట్లాడుతూ... బిజెపి మండల అధ్యక్షుల ఎన్నికల్లో మండలంలోని క్రియాశీల సభ్యులు, పోలింగ్ బూత్ అధ్యక్షుల అభిప్రాయ సేకరణ కీలకం, అభిప్రాయ సేకరణ లో భాగంగా 80 శాతం ఓట్లు వచ్చాయి రెండు రోజుల క్రితం పార్టీ ప్రకటించిన అభ్యర్థి అభిప్రాయ సేకరణ రోజు వరకు క్రియాశీల సభ్యత్వం లేదు. కేశంపేట్ మండలానికి వచ్చిన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ లచ్చిరెడ్డి అధ్యక్షురాలుగా ప్రకటించిన వ్యక్తికి క్రియాశీల సభ్యత్వం లేదని నామినేషన్ తిరస్కరించడం జరిగింది.తిరస్కరించిన నామినేషన్ ప్రజాధారణ లేని వ్యక్తిని ఇద్దరు నాయకులు నాపై కుట్ర పన్ని మండల అధ్యక్ష పదవి కట్టబెట్టడం జరిగింది.అలాంటప్పుడు మరి ఎందుకు అభిప్రాయ సేకరణ పెట్టారో, ఆ నాయకులకే తెలియాలి. షాద్ నగర్ నియోజకవర్గం లో అభిప్రాయ సేకరణ వద్దు మేము చెప్పిన వారికే అధ్యక్ష పదవులు కట్టబెట్టండని ముందే చెప్పాలి అని అన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ఇవ్వకుండా పనిచేయని వారికి పదవులు ఇస్తే మండలంలో పార్టీ భ్రష్టు పట్టడం కాయమని అన్నారు.వచ్చేవి స్థానిక సంస్థల ఎన్నికలు



కాబట్టి మీ ఇష్ట పూర్వకంగా పదవులు ఇస్తా మంటే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు పార్టీ ఎవరింట్లో పుట్టలేదని అన్నారు.మీరు చేసిన ఈ ఘనకార్యాన్ని నియోజకవర్గ ప్రజల దగ్గరికి తీసుకెళ్తామని అన్నారు.ఆల్వాల్ ఎంపిటిసి లో ఎంపీ ఎన్నికల్లో ఎంపీ గారికి వచ్చిన ఓట్లే మీయొక్క పని తనం తెలిసిపో యిందన్నారు. మీరు చేసిన కుట్ర పూరిత అధ్యక్ష ప్రకటన చేసినందుకు కేశంపేట్ మండలంలని నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీ లో కొనసాగుతూ వారి పదవులకు రాజీనామా చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జిలు, క్రియాశీల సభ్యులు, భూత అధ్యక్షులు, మరియు సీనియర్ పాల్గొన్నారు.

